# శిక్ష

ఫెళ్ళున ఎగిరి ఆకాశపు అంచుల్ని తాకి వేగంగా క్రిందికి దొర్లుకుంటూ వచ్చి, ఒడ్డునేవున్న శిలలను కౌగలించి శకలాలయి జల్లుగాపడి పొడి ఇసుకను తడుపుతున్నాయి కెరటాలు. అంతరిక్షంలో సుందరమైన శుక్రతార ఉదయించింది. నీలిరంగు క్రమంగా నల్లబడిపోతున్నది.

ఊరికి దూరంగా సముద్రపు ఒడ్డున ఎత్తయిన కొండల మీద జీవన్మరణాలతో అనుక్షణం పోరాడుతున్న క్షయ రోగులకు నిలయమైన శానిటోరియం నిలిచివుంది.

అద్దాల తలుపుల కిటికీ తెరిచి అరచేతుల్లో చెక్కిళ్ళను దాచుకుని నీలవేణి నదిని చూస్తూ కూర్చున్నది. అర్థరహితమైన ఊహలు సుడులు తిరిగి గుండెలోని జీవన స్రవంతిని హరించుకు పోతున్నాయి.

'అరుణ'





జీవశక్తులన్నీ పాలిపోయి నిర్జీవమైనయి. ఆమె ముఖంలో అంధకారరేఖ అలుముకుంది. ఎంత ఆపుకున్నా దుఃఖం ఆగటంలేదు. ఏవో ఏవో భావాలు సుడులు తిరిగి మనస్సులోకి దూకి బాధపెడుతున్నయి ఆమెని.

వ్రాస్తున్న పుస్తకంలో చివరి పేజి మిగిలిపోయింది. బహుశ ఆ కాగితాన్ని నిండు జీవితంలో అక్షరాలతో నింపలేదేమో ?

అదృష్టం రూపంలో తనని వెన్నంటింది దురదృష్టం. ఆ దురదృష్టానికి తప్పని సరిగా తల వంచవలసి వచ్చింది. ఉన్మాదినిలా ధనంకోసరం పరుగు పెట్టింది. మృగతృష్ణలో నీరుందని హరిణం భ్రమించినట్లుగా, ధనంలో ఆనందం వుందని భ్రమించింది. తను ప్రాణంతో సమానంగా ప్రేమించిన జీవిని తిరస్కరించింది.

ఈ పాపానికి శిక్ష లేదా ?

నిద్రావస్థలో గడిచింది జీవితం. అది పునరావృతమౌతుంటే జలలా వూరుతుంది దుఃఖం. హృదయ పరిమాణం ఎంతో చిన్నది. కాని సప్తసాగరాలతో సమానమైన దుఃఖం వుంది అందులో !

ఆరు సంవత్సరాల కాలం జీవితంలో ఎంతో మార్పును తెచ్చింది. ఏది జరగాలని ఆశించిందో అదే జరుగలేదు.

దేన్ని జరిపించమని వేయి దేవుళ్ళకు మ్రొక్కుకుందో అదే జరిపించలేదు. గాలిమేడలన్నీ కూలిపోయినయి.

జీవితంలో ఇంత మార్పును తెచ్చిన ఈ ఆరు సంవత్సరాల కాలాన్ని కత్తిరించివేయగలిగితే ? ఈ సమర్థత తనకుంటే ? జీవితాన్ని తను ఎవరికి సమర్పించుకోవా లనుకున్నదో వారికే దక్కకుండా పోయింది. వెన్నెలలో, చల్ల గాలిలో నిండుగా వికసించిన గులాబి పువ్వు, ఎంత వెన్నెలని, చల్లగాలిలోని చల్లదనాన్ని పీల్చుకోగలదో, అంత ఆనందాన్ని పీల్చుకుంది జీవితం.

కర్మ పేరు చెప్పుకుని నాట్యం చేస్తున్నది కాలం. సుఖ దుఃఖాలతో జంజాటన పడే వ్యక్తుల్ని, వారివారి జీవన పథాలమీద పడేసి లాక్కుపోతున్నది కాలశకటం.

నీలవేణి గుండెలో భరించలేని బాధ పేరుకుపోతున్నది. ఎంత ప్రయత్నించినా గత కాలపు భగ్నావశేషాల మీదనుంచి మరలటంలేదు మనస్సు.

ఆమె హృదయంలో ఏదో మూల నుండి మూలుగు వినిపిస్తున్నది. ఆమె కను రెప్పలు ఎన్నో నీటి బిందువుల్ని మోస్తున్నయి.

బయట నలువైపులా చీకటి ముసురుకుంటున్నది. నిశ్శబ్దాన్ని భగ్నం చేస్తూ బెస్తలు పాడుతున్న పాట వినిపిస్తున్నది. ఆ పాటకి అంతరాయం కలిపిస్తూ కళాసుల కేకలు మిన్నంటుతున్నయి.

నీలవేణి ముందున్న పుస్తకం నది మీద నుండి వచ్చిన గాలికి రెపరెపకొట్టు కుంది. చలించే స్వభావం గల ఛాయ లాంటి జీవితం, నీడలాగే మనస్సులో కదులుతున్నది. నిరాశలు భవిష్యత్తుకి కత్తెరలేస్తున్నాయి. భవిష్యత్తు పైన విశ్వాసం పోయింది. భవిష్యత్తును నమ్మలేని ఆమె కనులు చెమ్మ దేలినయి. ఉన్నతురాలి నవుతున్నానని భ్రమించి పతనమైపోయింది. హీన స్థితికి దిగజారి పోయింది. అశ్రుబిందువులతో నిండిన కనులతో బయటకు చూసింది. చీకటి దట్టంగా పాపంలా అలుముకుంటున్నది. సముద్రపు ఘోష ఆకాశాన్నంటుతున్నది. కెరటంలా అనంత భవిష్యత్తు దుర దృష్టపు శిలలకు తగిలి ఛిన్నాభిన్నమై ఏడుస్తూ పడిపోయింది.

## 2

వెన్నెల! సముద్రపు ఒడ్డున బంగార పొడిలాంటి ఇసుకలో నిలబడిపోయింది నీలి.

"ఎల్లొత్తా నీలీ," అన్నాడు ఉత్సాహంగా కొత్త పడవలో కూర్చుని చిన్నప్ప.

ఉత్తుంగ తరంగాలపై తేలి, నాట్యం చేస్తూ కనుల ముందు నుంచి కదలి పోయింది పడవ. క్షణ క్షణానికి దూరమై పోతున్న పడవ వెన్నెల చారల గుండా కనిపిస్తోంది.



ఈ వెధవ చుట్టలు మానేరాదూ? 30 ఏళ్లలో పీటిమీద తగలేసిన డబ్బుతో ఓ ఇల్లు కట్టి ఉండవచ్చు ఈ పాటికి.

నీ బోడికవుర్లకేం వచ్చే! ఓ బీడీ ముక్కయినా కాల్చలేదుగా, నువ్వేం కట్టావు? ఎప్పుడూ అద్దె కొంపలేగా. అయినా రేపు నేను చస్తే నాతో వస్తుందా ఆస్తి?

---

దూరమవుతున్న పడవ వంక చూస్తూ ఇసుకలో ప్రతిమలా నిలబడిపోయింది నీలి. క్రమంగా పడవ అదృశ్యమై పోయింది.

చెమ్మగిలిన కళ్ళతో నీలి గుడిసెకి బయలుదేరింది. ఇసుకలో అడుగులు బరువుగాపడుతున్నాయి. సముద్రమంటేనే భయం తనకి. సముద్రంతోటే ఆటలాడు కుంటాడు చిన్నప్ప. వాడి జీవితమంతా ఆ సముద్రపు ఒడ్డునే గడిచి పోయింది. వెన్నెల బిందువులాంటేది వాడి జీవితం. దానిలో చెడు లే

హృదయం అ

నిరాశా, :

నీలి న

అ

"చిన్నప్ప నీ కొడుకు. ఆడ్ని రచ్చించు తల్లీ!" అంది ఘోషించే సముద్రం వంకచూసి దణ్ణంపెడుతూ.

హృదయం మూగది. తనలోని భావాలను ఇతర మానవులకు తెలిసిన భాషలో వ్యక్తంచేయలేదు. అసలు చేయవలసిన పనేలేదు. తను చిన్నప్పను ప్రేమిస్తున్నదని అందరికీ తెలుసు. ఆ గూడెంలో ప్రతి వారి దృష్టిలోనూ తను చిన్నప్ప భార్య. పుట్టినప్పటినుంచి ఇద్దరి జీవితాలు ఆ సముద్రపు ఒడ్డునే గడిచిపోయినయి. ఇంతవరకు మంచికీ చెడుకీ అతీతంగానే, ప్రసన్నంగానే గడిపారు జీవితాన్ని. హృదయంలో ఇంతవరకూ మంచికీ చెడుకీ ఘర్షణ జరుగనేలేదు.

తెలీకుండానే గుడిసె చేరుకుంది. దాదాపు జీర్ణావస్థలో వుంది గుడిసె. అక్కడక్కడ చెదిరిపోయినయి తాటాకులు. మట్టి గోడలనుండి మట్టి రాలిపోయింది.

వీర్రాజు ఇంట్లోలేదు. సారాకొట్టుకు పోయుంటాడు. వీర్రాజు కది వుంటే మరొకటి అక్కర్లేదు. రూపాయలో పదిహేను అణాలు సారాకి ఖర్చు

[illegible] ...నితో తిండి—

పెట్టుకుని పడు

వుంది పగ

...భించిన

తనలో ఏముందని చిన్నప్ప ప్రేమిస్తున్నాడు? వాడి హృదయంలో అనుభూతి వున్నట్టులేదు. అంతకన్నా వాడికి భవిష్యత్తుమీద అచంచల విశ్వాసం వున్నది. వాడు జీవితాన్ని వర్తమానం కన్నా, భవిష్యత్తులో మరొక కోణంలో చూసుకుంటాడు. నీలి లేత ఎదలో చిన్నప్పపైన జాలి, అవ్యక్త ఆవేదన నిండుకున్నయి. ఆమెలోని సహజ దౌర్బల్యం ఎక్కువై స్వార్థం పూర్తిగా హరించిపోయేసరికి, ఆమెకి తెలియకుండానే దుఃఖం వచ్చింది.

"పాపం, అయ్యా, అమ్మా లేరు ఆడికి. ఎట్టా కట్టపడతాడో, ఏటో—" అనుకుంది.

ఆమె హృదయం తప్ప మిగతా అంతటా మౌన వాతావరణంతో నిండిపోయింది. దాన్నెవరూ ఇప్పుడప్పుడే భగ్నపరచలేరు.

పదహారు సంవత్సరాల తరువాత ఈనాడు ఒంటరిగా పడుకుని భూత, భవిష్యద్వర్తమానాలలో వివిధకోణాలలో జీవితాన్ని చూస్తూ తనలో తాను తర్కించుకోసాగింది. ఏ కోణంలోంచి చూసినా, ఆమెకు చిన్నప్ప అతనిలోబాటు మూడు కాలాలు చరిస్తున్నట్లుగా కనిపించినయి.

"చిన్నప్ప నా వాడు." అనుకుంది దృఢవిశ్వాసంతో.

సన్నగా అస్పష్టంగా కేకలు విని

పిస్తున్నయి. వీర్రాజు వస్తున్నట్లున్నాడు. అయినా నీలి కదల్లేదు.

ఏకాగ్రతతో ఆలోచించుకుంటున్న ఈ భవిష్యత్తులో దాంపత్యాన్ని ఈ అస్పష్ట నవ జాగృత చైతన్యం కదలించ లేకపోయింది. మృత్యువుకు ప్రతి రూపమైన నిద్ర ఈ వేళ ఆమెను తన ఒడిలోకి తీసికోలేదు. ఈ అసమగ్ర జీవిత చర్విత చర్వణంలోని ఆవేదన నిద్రని చెదర గొట్టింది.

భళ్ళున తలుపుతెరిచి తూలుతూ నిల్చున్నాడు వీర్రాజు. వెన్నెల ఈ నలభై ఏళ్ళ మహా కాయపు మనిషి చాటుగుండా లోపలికి రావాలని ప్రయత్నిస్తున్నది.

సారా వాసన గుప్పుమంది.

'నీలీ, నీలోయ్, ఏడనే – ఏడసచ్చి నావ్? ఏయ్ నీలీ—'తూలుతూ అరుస్తు న్నాడు వీర్రాజు

నీలి పలుకలేదు. కావాలనే పలుక లేదు. ఈ త్రాగుడుతో జీవితాన్ని నాశనం చేసుకుంటున్న తంత్రంటే అసహ్యం నీలికి.

"ఇదేటి నిద్దర! లెగవనేదు– ఎహ్, లెగవ్వే."

నీలి బద్ధకంగా లేచి కూర్చుంది.

"ఏటికావాలె, తాగొచ్చినావు, పండుకోరాదు."

"నాకు నువ్వేటి సెప్పేది, నాకు తెల్సు. సరేగాని, నీలీ ఓరూకుంటే ఇయ్యే. పనొచ్చింది–" అర్ధరాత్రి ఆపనేమిటో తెలుసు నీలికి.

"నా కేడది?"

"సిన్న ఇయ్యలా–ఆడి త్తాడు కదం టనే, ఉంటది సూడు–ఎహ, సూడశా–"

"లేదయ్యా."

"నేదూ–?" బలంగా కాళ్ళతో తన్ని గొణుక్కుంటూ లోనికి పోయాడు.

దైన్యత, దరిద్రాలలో వున్నది దౌర్బల్యం. ఇదే మనిషిని అత్యంత హీనస్థితికి లాక్కుని పోతుంది. పథ విహీనుల్ని చేస్తుంది మానవుల్ని.

వీర్రాజు తూలుతూ, అరుస్తూ మౌన వాతావరణాన్ని భగ్నంచేస్తూ, నేలమీద బోర్లగిల పడుకున్నాడు. కాని కొన్ని నిముషాలకే అతను సేవించిన ఈ మహత్తర ఔషధం తాలుకు మత్తు అతన్ని జాగ్రదావస్థను దాటించి పూర్తిగా సుషుప్తిలో లీనంచేసింది. ఎర్రబడిన అతని కళ్ళపై బరువుగా రెప్పలు వ్రాలినయి.

నీలి కళ్ళు తెరుచుకునే పడుకుంది. తాటాకుల సందులలోంచి వెన్నెల వచ్చి గుడిసె అంతా నిండింది.

ఛిన్నాభిన్నమై అణువుల రూపంలో ఒకదాని వెనుక మంచు బిందువుల్లా నిశ్శబ్దంగా జారిపోతున్నయి కాల బిందువులు. పట్టుకుందామని ప్రయత్నించింది నీలి. అందని అణువులు దూరమై అనంతమైన గతంలో లీనమై పోతున్నయి.

ఉండుండి మౌన వాతావరణాన్ని చీలుస్తూ అస్పష్టంగా పాట వినిపిస్తున్నది. చిన్నప్ప వస్తున్నట్లున్నాడు.

మెల్లగా బయటకొచ్చి, బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంది.

మసక వెలుతురు వ్యాపించింది బయట. చుక్కలు అదృశ్యమై పోతున్నాయి. చందమామలోని దీపం ఆరిపోయినట్లుంది

తూర్పుకొండ వెనుక వసంతం చల్లినట్లు ఎర్రబడుతోంది.

ఒక్కసారిగా సముద్రపు ఒడ్డుకి పరుగెత్తింది. దూరం తగ్గినకొద్దీ పాట స్పష్టంగా వినిపిస్తోంది.

రాతి బండమీద నిలబడి సముద్రం వంక చూసింది.

దూరంగా పడవలు తిరిగి వస్తున్నాయి. నల్లని నీళ్ళమీద తెల్లని తెరచాపలతో తేలుతున్నాయి పడవలు.

నీలి మనస్సు ఆనందంతో నిండిపోయింది. అంతలో జాలి, ఆవేదన, భయం ఎక్కడ్నించో వచ్చి ఆనందంలో మిళితమైనయి.

ఇంత చిన్న వయస్సులోనే ప్రకృతి శక్తులతో ధైర్యంగా పోరాటం ప్రారంభించిన చిన్నప్పని కాపాడి రక్షించమని వేయి దేవుళ్ళకు మొక్కుకుంది నీలి.

''ఏటి సూత్తుండవు ?''

ఉలిక్కి పడింది. కన్ని నవ్వుతూ నిలబడింది.

''ఏడకెల్లినావు ? పొద్దుటాల లేవు.''

''ఏడకెల్లినాను. ఈడనే ఉన్నాను నీలీ. అడవి కెల్లినావా ?''

నీలి వెళ్ళలేదని తలూపింది.

"అడ కెవరో చినిమావాళ్ళొచ్చినారు. చినిమా నేదూ, తీత్తారంట—''

నీలి కీ మాటలు అస్పష్టంగా వినపడ్డయి. రెండు కన్నులూ, మనసూ చిన్నప్ప పడవమీదనే కేంద్రీకరించినయి.

అంతరిక్షంమీద ఎర్రని అరుణ కిరణాలు వ్యాపిస్తున్నయి. కూటికోసరం గూటిని వీడిన శకుంతాల కేకలు నిక్వణమువలె వినిపిస్తున్నయి.

చిన్న పడవ అంత కంతకు దగ్గర పడుతున్నది. ఒడ్డునేవున్న నీలినిచూసి ఉత్సాహంతో తెడ్లు వేస్తున్నాడు చిన్న!

నీలి ముఖాన దరహాసం వెలిగింది.

"నీలీ, సూడే ఎన్ని పట్టినానో— సావిరంగా, ఇయ్యాల రూకల వరసమే." అన్నాడు ఉత్సాహంతో.

పడవ ఒడ్డుకొచ్చింది. చిన్న నీళ్ళలో దిగి పడవను లాక్కుని వచ్చాడు. నీలి ఒంగి చూసింది. అందులో రకరకాల చేపలు కొన్ని వందలు వున్నాయి.

"ఇయ్యన్నీ నువ్వే పట్టావా !''

''ఉఁ ! ఓరనుకున్నావు ?"

నీలి మాట్లాడలేదు.

''నడవ్వే పోదాం."

"ఏడకి ?"

"సంత కాదంటనే ఇయ్యాల—''

నీలికి గుర్తు వచ్చింది ఈ రోజు సంతని. చేపల్ని తీసికుని ఇద్దరూ సంత చేరుకున్నారు.

గంటసేపట్లోనే చేపలు పూర్తిగా అమ్ముడు పోయినయి.

''ఇక పద పోదాం. ఇయ్యాల సావి రంగా, మా పిచ్చి డబ్బొచ్చిందిలే.'' వాడి ఉత్సాహానికి పట్టపగ్గాలులేవు.

నీలి బయలుదేరింది భారంగా. రాత్రి పడిన ఆవేదన తాలూకు వేడి హృదయంలో ఇంకా వుంది.

ముందిక్కడ్నించి పోవాలి. ఈ జాగృత ప్రపంచంలో బ్రతుకలేదు. ఎవరూలేని నిర్జన ప్రదేశంలో తను, చిన్నా కలిసి పిచ్చుకగూళ్ళు కట్టుకుంటూ జీవితాన్ని గడిపెయ్యాలి.

చిన్నప్ప ఏవో కొంటూనే వున్నాడు.

"చిన్నా, పద పోదాం,బువ్వొండాలి"

''వత్తున్నా" అన్నాడేగాని కదల్లేదు. ఇంకా ఏవో బేరం జేస్తున్నాడు.

''నీలీ, ఈడకొచ్చినావ్ ? ఎదకలేక సచ్చినా—'' అన్నాడు వీర్రాజు.

ఇంకా మత్తు వదిలినట్లులేదు. తూలుతున్నాడు.

నీలి మౌనంగా వుంది. ఇవ్వాళ వీర్రాజుమీద ఎందుకో కోపంగావుంది.

"ఏరా సిన్నా, అమ్మినావు శాపల్ని?"

చిన్న తలూపాడు.

"ఒరే సిన్నా. ఓ రూకుంటే ఈరా?''



"పెళ్ళికాకముందు భీముడు, దుర్యోధనుడు వేషాలు వేసేవాడిని. ఇప్పుడు నకులుడు, సహదేవుడు వేషాలు వేస్తున్నాను."

నీలి వారించబోయింది. కాని అప్పటికి చిన్న చేతులోని నలిగిన అయిదు రూపాయల నోటు వీర్రాజు చేతిలోకి మారిపోయింది.

నీలి నిట్టూర్చి గృహోన్ముఖురాలైంది. కాని ఆ సంతలోనే దురదృష్టం తనకోసరం వెదుక్కుంటూ వచ్చిందని వూహించలేక పోయింది.

* * *

''నమస్కారం సార్ !''

వీర్రాజు వెనక్కితిరిగి చూశాడు. ఇద్దరు వ్యక్తులు నిలబడి వున్నారు.

''ఓరు—"

''నాపేరు గిరీశం. మీతోపనిమీద వచ్చాను.''

''ఏటి ?''

''ఇందాక కనిపించిన అమ్మాయి మీ అమ్మాయేకదూ?''

''నాకూతురే బాబు,'' అన్నాడు నీలితో వచ్చిన పనేమిటో తెలీక వీర్రాజు.

''నేను నిర్మాతని, దర్శకుడ్ని...''

వీర్రాజు అర్థం కానట్టు చూశాడు.

''సినిమాలు తీసేవాళ్ళం.'' అన్నాడు రెండోవ్యక్తి వీర్రాజు కర్థమయ్యేభాషలో చెప్పాలని ప్రయత్నిస్తూ.

''ఏందీ యవ్వారం?''

''మీ రొప్పుకుంటే మీ అమ్మాయిని మా పిక్చర్లో అంటే తర్వాత పిక్చర్లో హీరోయిన్‌గా బుక్ చేద్దామని-'' అన్నాడు గిరీశం.

''సార్!'' అన్నాడు ఆశ్చర్యంగా రెండోవ్యక్తి గిరీశం మాటల కడ్డువచ్చి

''నువ్వూరుకో; ఏంసార్?''

''ఏందో నాకేటీ తెలీటంలేదు. సందె కాడ మా గుడిసెకి రండి.'' అన్నాడు వీర్రాజు.

''తెలీటాని కేముందండీ. మీరు 'ఊఁ' అంటే మీ అమ్మాయి మా తదుపరి చిత్రంలో నాయిక అవుతుంది. ఏవంటారు?''

వీర్రాజు కేం చెప్పటానికి తోచలేదు.

''ఆలోచించుకోండి. పది వేలు—''

వీర్రాజు ఆగిపోయాడు. 'పదివేలు..' పదివేలుంటే దరిద్రం ఎగిరిపోయినట్టే! పదివేలు జీవితంలో సంపాదించగలడా? ఆలోచిస్తూనే నడుస్తూ గుడిసె చేరుకున్నాడు.

''అదేమిటిసార్, ఆ అమ్మాయి నెవర్నో హీరోయిన్‌ని చేస్తా నంటా రేమిటి?''

''హరీ, నీకు బొత్తిగా తెలివి లేదోయ్. మనం తీయబోయే పిక్చరు బెస్తవాళ్ళ జీవితానికి సంబంధించినది. ఈమె బెస్తకన్య. అందమైనది. ఈమెను పైకి తీసుకొచ్చామా మనకు పేరు వస్తుంది.''

''ఈవిడేం నటిస్తుంది సార్?''

''ఆఫ్ట్రాల్, నటనకేముందోయ్? కాస్త ట్రైనింగిస్తే ఎవరైనా చేస్తారు యాక్షను. ఈవిడ చేయలేదంటావా? ఒక్కపిక్చర్లో యాక్టు చేసిందంటే ఇక అలవాటయిపోతుంది. పైగా ఎక్కువ డబ్బు ఇచ్చుకో నక్కర్లేదు. తెలిసిందా? ఏవంటావ్?''

హరిముఖం వికసించింది.

''సార్, మీరు...''

''సర్లే, పద టెంట్‌కి పోదాం!''

* * *

''అయితే ఒప్పుకున్నట్లే—''

''ఈ యవ్వారం బాగున్నదే, కట్ట పడకుండా రూకలు వత్తన్నయి. బాబూ, నాను అన్నానని అనుకోకండి. ఓటి సెప్పుతారూ—మీకాడ ఎన్నాళ్లుండాల?''

"ఎన్నాళ్ళోనా? ఓ పది నెలలలో అయి పోతుంది—''

''ఏందే నీలి, ఏవంటవు ?''

నీలి తలూపింది.

''బాబూ, నా కూతురికి నటించటమే రాదే, ఏట్టా ?"

''అదంతా మేం చూసుకుంటాం లేండి. మరివస్తా.''

హరి,గిరి లేచారు.

వాళ్లు వదలిన బ్రాందీబాటిల్ పూర్తి చేశాడు వీర్రాజు.

గుడిసెచుట్టూ గుమిగూడిన గూడెం ప్రజలు లోపలికొచ్చి నీలిని చుట్టుముట్టారు. కాని నీలికళ్ళు చిన్నని వెదుకుతున్నాయి. చాటుగా కన్నిని పిలిచి అడిగింది.

''ఆడు ఏడున్నాడే ?"

''ఓరు ?''

''చిన్నా !''

''ఒడ్డున కూకున్నాడే !''

నీలి గుంపును చీల్చుకుని పరుగెత్తింది.

''చిన్నా, చిన్నా...''

''ఏందే నీలీ?"

చిన్నడి గొంతులో జీరపలికింది.

''చిన్నా, నాను...నా...ను''

చిన్నడిముఖంచూసి ఆగిపోయింది.

''విన్నాను.''

అంత ఉత్సాహాన్ని మూడక్షరాల జవాబుతో అణగార్చి వేశాడు.

''చిన్నా, ఏందది ? అట్టున్నావేం ? ఉష్ణమొచ్చిందా ?''

''నేదు.''

''ఏటయింది చిన్నా ?''

"నీలీ, నీ వెళ్ళటం నాకిట్టంనేదు."

"ఏటంటున్నావు ? నీకిట్టంనేదా ?''

''నేదు. ఆడకెళ్తే...''

"సెప్పు—"

''నాను గాపకం రాను."

"నాను మల్లీ వత్తా నిక్కడకు. ఓ సంవత్సరం. ఆ డబ్బుతో ఇద్దరం—''

''నీకు తెలీదు నీలీ, నాను విన్నాను."

"నే వత్తాను. చిన్నా, నిన్నుతప్ప ఓర్నీ వరించను." అంది ఇసుకతో నిండిన చిన్నడి చేతిలో తనచేతిని వుంచి.

చిన్న మౌనంగా తలూపాడు.

"ఏటి, సత్తెంగా పొమ్మంటున్నావా?"

"ఎల్లు నీలీ. నన్ను గాపకముంచుకో. నే నీడనే ఉంటాను." వాడిగొంతు రుద్ధమైంది

"చిన్నా—" అంది బరువుగా.

"నీలీ—"

* * *

నీలవేణి కనులు చెమర్చినయి.

పుస్తకంలో కాగితాలు రెప రెప లాడినయి. లైటు వెలుగులో మార్పు అతి స్పష్టంగా కనిపిస్తున్నది.

తెలిసో తెలియకో ఒక మెట్టుమీద కాలుపెట్టి జారిపోయింది. ఇక మళ్ళీ లేవలేదా ? లేచే శక్తి తనలో లేదా ?

వీర్రాజు త్రాగుడుతో హతమై పోయాడు. సమాధిలో నిదుర పోతున్నాడు. తన జీవితమనే చెలమకు నీటి బుగ్గను నిలిపేసింది వీర్రాజే. ఈనాడు నీడలువున్న ఏకాంత ప్రదేశానికి పరుగుపెట్టి తను చేసిన పాపానికి ఫలితంగా ఏర్పడిన దుఃఖరస హృదయాన్ని శోకించి శూన్యం చేసుకుంటున్నాడు. తను వంటరిగా నిలిచిపోయింది. ఏదో అన్వేషణ చేస్తున్నది. తనలోని జీవశక్తులన్నీ పాలిపోయినయి.

సుఖ దుఃఖాలతో గుంజాటనపడే వ్యక్తుల్ని వారి వారి జీవన పథాలమీద పడేసి లాక్కుపోతున్నది కాలశకటం.

ఆరు సంవత్సరాలు ఇలాగే దాటించింది తనని. ఈ ఆరు సంవత్సరాల కాలం ఊబిలో చిక్కుకున్నట్లు బాధపడింది. ఎంతమార్పు తనలో! నీలి నీలవేణిగా మారిపోయింది. హోదా పెరిగింది, కాని మనసు!

*　　*　　*

ఆరోజు 'మత్స్యవేధనము' చిత్రానికి ఔట్‌డోర్ షూటింగ్ ఆసముద్రపు ఒడ్డునని గిరి చెప్పినప్పుడు ఆనందంతో పొంగిపోయింది.

"మీరు చాల హాపీగా వున్నారే?"

"అవును! అక్కడ నా బాల్య స్నేహితుడ్ని మీటవ్వచ్చు."

"ఎవరు?"

"చిన్నా! వాడిని చూసి చాలరోజులయింది."

"అతనేం చేస్తుంటాడు?"

"చేసేందుకేముంది. అక్కడున్నవారు చేసేది ఒకటే పని. చేపలు పట్టటం."

"బాగా డబ్బుందా ఏం?"

"ఉహుఁ! పూర్ ఫెలో. ఏమీలేదు."

"నీలవేణీ, మీకు సినీఫీల్డ్‌లో 3 సంవత్సరాల అనుభవమే వుంది. వ్యక్తులతో ఎలా మెలగాలో కాస్త తెలుసుకోండి."

"అంటే?"

"మరేంలేదు. మీరిప్పుడు గొప్పవారు. మీరు గొప్ప సినిమా నటులు. మీపేరు దేశమంతా మోగిపోతున్నది. మీ హోదా పెరిగింది. మీరు ధనవంతుల స్నేహంమాత్రమే చేయాలి. ఒకవేళ మీ పాత స్నేహితులు కనిపిస్తే చూడనట్టు వెళ్ళిపోవాలి. అదే నాగరికత. అప్పుడే మీ విలువ పెరుగుతుంది."

నీలవేణి మాట్లాడలేదు. కాని మనస్సులో మధనపడసాగింది. పొరపాటున ఉత్సాహంలో ఈ మాట పైకి అనేసింది. ఒక్కొక్కప్పుడు సత్యం చెప్పటమే మానసిక బాధకు కారణమౌతుంది. ధనం మానవుల హృదయాలలో నిరంకుశత్వాన్ని సృష్టిస్తుంది.

హృదయంలో ఆవేదన పరాకాష్ఠనందుకుంది. కాలం తనపట్ల నిర్దాక్షి

ణ్యంగా ప్రవర్తిస్తున్నది. ఈ మూడు సంవత్సరాల కాలంలో ఎన్నిసార్లు తను భరించలేని ఈ భయంకర అపవిత్ర వాతావరణాన్ని దాటిపోవాలని ప్రయత్నించిందో లెక్కలేదు. కాని ప్రయోజనంలేక పోయింది. వారిముందు తనెందుకని అంత బలహీనురాలు ?

నీలి కనుకొలకులలో నీరు గూడు కట్టుకొంటున్నది. ఉక్కిరి బిక్కిరవుతున్న ఆవేదన అశ్రుజలంతో పరిపూర్తిని పొందదలిచింది.

ఏకాంతంగా వుండాలని ఎంత ప్రయత్నించిందో, అంత కష్టమైంది.

బలంగా గుండెలో మండుతున్న కొరివి పడ్డట్లు శేషప్రశ్న పడ్డది.

ఆత్మని వంచించుకుని, తనలోని స్త్రీత్వానికున్న విలువను త్రుంచేసి ఇక్కడికి వచ్చింది. ఊబిలో చిక్కుకున్నది.

నీలవేణి పంజరంలోని పక్షిలా విలవిల తన్నుకుంది !

## 3

ఆ సముద్రపు ఒడ్డు నీలివేణిని పలకరించింది. పరిచితమైన ఆ ప్రదేశంలోని ప్రతి అణువు తన్ని చిరునవ్వుతో ఆహ్వానించింది. కాని మనస్సు నిలవటంలేదు. దుఃఖంతో తడిసిపోతున్నది.

అదృష్టం ఆమెని అక్కడ్నించి వేరు చేసింది. కాని మనస్సుని అక్కడ్నించి వేరు చేయలేకపోయింది.



"రెండు రోజుల తరువాత మా ఆవిడతో మాట్లాడాను."
"ఏం ఈ మధ్య మీరు మాట్లాడుకోలేదా ?"
"అబ్బే అది మాట్లాడుతున్నప్పుడు మధ్యలో మనం మాట్లాడకూడదు."

---

తనకి బ్రహ్మరథం పట్టారు అక్కడ. కాని తను బ్రహ్మరథం పడుదామనుకున్న వ్యక్తి అక్కడ కనపడలేదు.

'చిన్న డిక్కడలేదా ?'

* * *

మనోహరమైన సాయంత్రం.

ఒంటరిగా వాహ్యాళికి బయలుదేరింది. దూరంగా అరుణకిరణాలు ఎర్రగా ప్రకాశిస్తూ పశ్చిమాద్రి చాటున అంతర్ధానమౌతున్నాయి. ఆకాశకన్య సిగ్గుపడుతున్నది.

గుబురుగుబురుగా చెట్లు పెరిగినయి. లతలు చెట్లను ఆలింగనం చేసుకున్నాయి.

చీర అంచులు పాదాలపై నాట్యం చేస్తున్నయి. చిరుగాలికి ముంగురులు ముఖాన పడి చెదిరి పోతున్నాయి.

ఆలోచిస్తూ నడుస్తున్నది.

అస్పష్టంగా కళాసుల పాట విని పిస్తున్నది. ఎన్నేళ్ళక్రిందటనో ఆ పాటని వింది. గతం స్ఫురణకు వచ్చి గుండెల్లో బాధని రేపింది.

ఉండుండి వేదాంత పుట్టుకువస్తున్నది మనస్సులో. కాని అంతలో ఏదో ఆశ ! చిన్నణ్ణి కలిసి తీరాలి. ఎలా ?

"నీలీ."

తలెత్తి చూసింది. ఎవరు ? ఎవరా పిలిచింది? మనస్సు విపంచియై మ్రోగింది. ఆశతో చూసింది.

చిన్నడు భయంతో తలవంచుకున్నాడు.

నీలవేణి ముఖంలో తృప్తి వెలిగింది. చిన్నడు చూసిన చూపులు అగ్గిపుల్లలవలె వచ్చి హృదయపేటికకు గీచుకుని భగ్గున మండుతున్నాయి.

చిన్నడివంక చూసింది. వాడిపైన కాలం తన ప్రభావాన్ని చూపించలేదు.

అలా వున్నాడేమిటి చిన్నడు ? అసలు చిన్నదేనా వాడు ?

చిన్న ఏమీ మారలేదు. నీలి—నీలవేణిగా వాడి జీవితాన్ని గురించి ఎలా రూప కల్పన చేసుకుందో అలా జరుగలేదు. కాలం ఇద్దరిపైనా సమాన ప్రభావం చూపినా, వాతావరణ ప్రభావం భిన్నమైంది. ఆరు సంవత్సరాల క్రిందట తనతో ఉత్సాహంగా కబుర్లు చెప్పే చిన్నకీ, ఇప్పటి చిన్నకీ భేదమేలేదు. పలకరించాడే కాని చిన్నకి భయంగానే వుంది. ఇప్పుడు నీలి తన నీలి కాదు. ఆ నీలిలోనూ, ఈ నీలిలోనూ ఎంతో మార్పు కనిపించింది వాడికి.

నీలి పలక్కపోవటం చూసి, చిన్న బోయిన ముఖంతో వెనక్కి తిరిగాడు చిన్న. వాడి ముఖం పాలిపోయి కళా విహీనమైంది.

"చిన్నా" మనస్సెంతో బిగ్గరగా పిలిచింది. కాని అంతలో మరోసారి దురదృష్టం రూపంలో గిరి వచ్చాడు. గొంతులోని పిలుపు దానంతటదే లోపలికి పోయింది. పమిట చెంగును నోటి కడ్డం పెట్టుకుని, దుఃఖాన్ని దిగమ్రింగుకుంది. ఎందుకీ బలహీనం ? ఎందుకీ అస్వతంత్రము ?

ఈమాత్రం స్వేచ్ఛ లేదా తనకి ?


హృదయానికి దెబ్బ తగిలింది. రక్తం చిమ్మినట్లు కన్నీరు చిమ్ముతున్నది. తలెత్తలేక పోయింది.

"అలావున్నారేం?" గిరి ప్రశ్నించాడు.

"ఏంలేదు." ముభావంగానే సమాధానం చెప్పింది.

చిన్నకి జరిగిన అవమానం తనకు జరిగినట్లే అనిపించింది. అగ్నిలా దహిస్తున్నది ఆ అవమానం !

ఎప్పుడో వచ్చే మరణం ఇప్పుడే ఎందుకు రాకూడదు ? ఒకనాడు చావంటే భయపడిన నీలవేణి, ఈనాడు మరణాన్ని ఆహ్వానిస్తున్నది.



రంగుల మామయ్య

విశ్వాసఘాతకురాలు తను! ఇచ్చిన మాటని నిలబెట్టుకోలేని అసమర్ధురాలు.

మంచితనం చిన్నని ఇవ్వాళ రక్షించ లేదు. నీలి మాట్లాడకపోవటం వాడి గుండెల్లో శూలంలా గ్రుచ్చుకుంది. భయ పడుతూనే పలకరించాడు. అనుకొన్న అవమానం నీలి చేయనే చేసింది. వాడి మనస్సు దిగజారి పోయింది. ఏ ఆశతో ఈ ఆరు సంవత్సరాలు జీవించాడో ఆ ఆశాదీపం ఆరిపోయింది. చీకటి అలుముకుంది వాడి గుండెల్లో. వాడికి ఇక దేనితోను నిమిత్తం లేదు. వాడు పూర్తిగా పిచ్చివాడు. వాడికి మంచి-చెడు స్వప్నసౌధాలు!

## 4

పుస్తకం పూర్తయింది. కాని చివరి పేజి మిగిలి పోయింది. తెల్లని కాగితం రెపరెపలాడుతూ బాధని రేకెత్తిస్తున్నది. ఈ పుస్తకంతో దురదృష్టంమీద కసి తీర్చుకొంటున్నది. ఈ పుస్తకాన్ని చదివి అందరూ దురదృష్టాన్ని తిట్టాలి. జీవితాన్నింతగా వంచించిన విధిని, కాలాన్ని దుయ్యబట్టాలి. హాస్పిటల్‌లోని గడియారం పన్నెండు గంటలు కొట్టింది.

"నీలవేణీ—"

తలెత్తి చూసింది.

సిస్టర్ నిలబడి వుంది.

"మీరు నిద్రపోవాలి. పడుకోండి. టైం పన్నెండయింది."

"నిద్ర రావటంలేదు."

"మీరు బాధ పడుతున్నారని మీ ముఖమే చెబుతున్నది. బాధ నిద్రని చెదరగొడుతుంది. నిద్ర బాధని మరపింప చేస్తుంది. పడుకోండి."

"నిద్ర వచ్చేందుకు మాత్ర......"

"ఉహుఁ! నాలుగు రోజుల్నించి వరుసగా వేసుకుంటున్నారు. వద్దు."

"ప్లీజ్, ఈ ఒక్కరాత్రి ఇవ్వండి. ఈ రాత్రి గడవటం మరీ దుర్భరంగా వుంది." అంది బ్రతిమాలుతూ.

నర్స్ విధిలేక స్లీపింగ్ టాబ్లెట్ ఇచ్చింది.

''థాంక్స్, ఇక నిద్ర పోతాను.''

నర్స్ తలూపి లైటార్పి వెళ్ళి పోయింది. కాని నీలవేణి దగ్గర అంతకు ముందే నాలుగు మాత్రలున్నయ్యని వూహించలేక పోయింది.

అభిమానులందరూ తన ఆరోగ్యాన్నాసిస్తూ ఉత్తరాలు వ్రాశారు. కాని ఏమిటి తృప్తి? స్వాతివానకు తప్ప ముత్యపుచిప్ప మూతబడనట్లు చిన్న వస్తే తప్ప తన మనస్సు మూతబడదు.

చివరిసారిగా నీలవేణి అశ్రుతర్పణాన్ని విడిచింది. మెల్లగా లేచి సూట్‌కేసులోని వీలునామా మీద సంతకం పెట్టింది. నాలుగు మాత్రలు మింగేసింది!

అదే సమయానికి చిన్న పిచ్చివాడిలా సముద్రపు ఒడ్డున కూర్చుని వున్నాడు. వాడి దృష్టి చీకటిలోంచి దూసుకుపోయి శూన్యాన్ని వెదుకుతోంది. కదలలేని పడవ గుంజుకుంటోంది. కోపంతో ఒక పిచ్చివాడు చెప్పిన కథలాంటిదే వాడి జీవితం! వాడి అంతరాంతరాలలో ఒకే ఒక ఆశయం ఆరిపోతున్న దీపంలా మినుకుమంటున్నది. నెమళ్ళలా నాట్యం చేసే తరంగాలు ఏ క్షణానైనా తన నీలిని తీసికొచ్చి ఒడ్డున పడేస్తాయి. అందుకే నల్లటి ఇసుకలో కూర్చున్నాడు. హఠాత్తుగా వాడికి అదృష్టం పట్టిందని వాడికే తెలీదు. ఈనాడు కొన్ని లక్షల కధికారి అని తెలీదు. అయినా ఆ అదృష్టాన్ని వాడు జీవితంలో అంగీకరించడు. ఒక్కరాత్రి ముందు నీలవేణి ముందుంటే నీలవేణి నీలిగా వాడి పాదాలు పట్టుకోటాని క్కూడా వెనుకాడేది కాదు. కాని నీలి మారిందనికాని, మారుతుందని కాని వూహించే శక్తిని వాడికి భగవంతు డివ్వలేదు. ఎందుకో?

